నేటి దినపత్రిక
# సూర్య
## కర్నూలు | నంద్యాల
గురువారం | 18 జనవరి 2024 | పేజీలు 8

కార్మికులకు అండగా

## టిజివి ట్రేడ్ యూనియన్



◆ కర్నూలు టిడిపి ఇంఛార్జీ టి.జి భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కార్మికులకు అన్యాయం జరిగితే టిజివి ట్రేడ్ యూనియన్ ఒక చెక్‌పోస్టులా ఉంటుందని ఇతర యూనియన్లు సైతం జాగ్రత్తగా ఉండే పరిస్థితిని తీసుకొచ్చామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. నగరంలోని సి.క్యాంపులోని టి.జి లక్ష్మీ వెంకటేష్ కమ్యూనిటీ హాల్‌లో టిజివి ట్రేడ్ యూనియన్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టిజివి ట్రేడ్ యూనియన్ అనుబంధ సంఘాల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగతా 2లో

శ్రీశైలంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలకు

## పూర్ణాహుతి

- శాస్త్రోక్తంగా బ్రహ్మోత్సవ పూజలు

**శ్రీశైలం, మేజర్‌న్యూస్ :** మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకుని పంచాహ్నిక దీక్షతో ఏడు రోజులపాటు నిర్వహింపబడే సంక్రాంతి బ్రహ్మోత్సవాలలో ఆరవరోజు బుధవారం శ్రీస్వామి, అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. శ్రీస్వామివారి యాగశాలలో శ్రీ చండీశ్వరస్వామివారికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం పూర్ణాహుతి, కలశోద్వాసన, త్రిశూలస్నానం, మహదాశీర్వచనం జరిపించబడ్డాయి. పూర్ణాహుతి మిగతా 2లో



ఫ్లవర్ డెకరేషన్ లో ఆలయం



## వరదలా కర్ణాటక మద్యం..!

- కర్ణాటక గ్రామాలు కాదండోయ్...
- మద్యం మత్తులో గ్రామాలు..!
- విచ్చలవిడిగా కర్ణాటక మద్యం
- ముడుపులతో మూసుకు పోయిన ఖాకీల కళ్లు
- మూడు సారా కొట్లు - ఆరు బెల్టు షాపులు

**ఆదోనిరూరల్, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాడు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంపూర్ణ మద్యపాన నిషేదం చేపడతామని, అక్క చెల్లెమ్మలు, మహిళా లోకానికి మాటిచ్చాడు. జగన్ అధికారంలోకి వచ్చి ఐదేళ్ల కాలం కూత వేట దూరంలో ఉంది. అయినా ఆంధ్రా గ్రామాలు కర్ణాటక గ్రామాలు తలపిస్తున్నాయి. వైసీపీ పదవీ కాలం గడుస్తున్న మద్యపాన నిషేధం ప్రక్కన పెడితే కర్ణాటక మద్యం, నాటుసారాలతో గ్రామాలు మద్యం మత్తులో అటు ఖాఖీ, ఇటు ఖద్దరు సాక్షిగా తూగుతున్నాయి. ప్రతి గ్రామంలో మూడు సారా కొట్లు... ఆరు బెల్టుషాపులుగా ఏ వీధిలో చూసినా దర్శనమిస్తున్నాయి. ఏ గ్రామానికెళ్లినా వాటర్ బాటిళ్లు దొరకవు సుమా... కర్ణాటక మద్యం ప్యాకెట్లు మాత్రం అడుగడుగున దొరుకుతాయి. గ్రామాల్లో ఉండే హోటళ్లు, కూల్‌డ్రింక్ షాపులు, బార్లను తలపిస్తున్నా యంటే అతిశయోక్తి కాదు. మరీ ఖాఖీలకు తెలిసే ఈ బహిరంగ కర్ణాటక మద్యం దందా జరుగుతోందని గ్రామాలు కోడై కోస్తోంది. ఖాఖీలకు తెలిసి జరిగితే మిగతా 2లో

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో మహిళా పక్షపాతిగా నాఅక్కలు, చెల్లెమ్మలుఅని చెప్పుకునే వైసిపి అధినేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కర్నూలు జిల్లాలో మాత్రం మహిళలకు మొండిచేయి చూపించారు. జిల్లాలో మహిళలకు గత ఎన్నికల్లో కేవలం పత్తికొండ టికెట్ మాత్రమే ఇచ్చారు. అయితే ఈసారి ఉమ్మడి కర్నూలు జిల్లాలో మహిళలకు ఒక్క టికెట్ కూడా దక్కకపోవచ్చని వైసిపి మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే ఎమ్మిగనూరు, ఆదోని, మంత్రాలయం, ఆలూరు, కోడుమూరు, కర్నూలు టికెట్‌లు దాదాపుగా పురుషులకు కేటాయించడంతో కేవలం పత్తికొండ టికెట్ మాత్రమే ఉంది. అది కూడా మహిళలకుదక్కే అవకాశాలు అంతంత మాత్రంగా ఉన్నాయి. అందులో కూడా ఒకపక్క ప్రస్థుత ఎంఎల్‌ఏ కంగాటి శ్రీదేవి మరోపక్క మిగతా 2లో



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో కప్పట్రాళ్ల బొజ్జమ్మ దంపతులు

వైసీపీలో బిసి మహిళలకు

## మొండిచెయ్యి..?

- కప్పట్రాళ్ల బొజ్జమ్మను వైసీపీ అధిష్టానం బుజ్జగిస్తుందా..?
- మహిళా కోటాలో ఎంఎల్‌సి పదవి కట్టబెడతారా
- జగనన్నపై నమ్మకం ఉందన్న కప్పట్రాళ్ల బొజ్జమ్మ
- 30 ఏళ్లుగా సేవ చేసిన టిడిపిలో మా కుటుంబానికి అన్యాయం
- జగనన్న మాటలు బట్టి టికెట్ వస్తుందనే నమ్మకం ఉండేది
- అభ్యర్థి ఎవరైనా సరే జగనన్న మాటకే కట్టుబాటు

ప్రజాక్షేత్రంలో

## 'అభిరుచి మధు'

- ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీకి 'సై'
- తెదేపా నుంచి బిజెపి ప్రధాన పార్టీల ముఖ్య నేతలతో నేరుగా పరిచయాలు
- ప్రజా సేవలతో ప్రత్యేక గుర్తింపు
- పార్టీ ఏదైనా ప్రజాసేవే లక్ష్యం
- రైతు కుటుంబం నుంచి వ్యాపార రంగం
- మాస్ లీడర్ నుంచి క్లాస్ లీడర్‌గా

8లో



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ ధనుంజయ రావు

అభివృద్ధి పనులను పరిశీలించిన

## రైల్వే జీఎం

**నంద్యాల అర్బ్, మేజర్‌న్యూస్:** నంద్యాల రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ ధనుంజయ పరిశీలించారు. రైల్వే స్టేషన్ ఆధునీకరణల కోసం రూపొందించిన మాస్టర్ ప్లాన్ వివరణ అడిగి తెలుసుకున్నారు. ప్రయాణీకుల సౌకర్యాలను మరింత మెరుగుపరిచి అందంగా తీర్చిదిద్దడం కోసమే ఈ అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. రైల్వే స్టేషన్ పరిసరాలను రైల్వే ఇన్‌స్టిట్యూట్, రైల్వే కాలనీ తదితర ప్రదేశాలను పరిశీలించి అభివృద్ధి పనులను సమీక్షించారు. క్రూ లాబీ తనిఖీ చేస్తూ మిగతా 2లో

సూర్య

గురువారం | 18 జనవరి 2024



### శ్రీశైలంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలకు

# పూర్ణాహుతి



హెూమ గుండానికి పూర్ణాహుతి పూజ ద్రవ్యాలను సమర్పిస్తున్న దృశ్యం

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమంలో శాస్త్రోక్తంగా నారికేళాలు,పలు సుగంధద్రవ్యాలు, నూతన వస్త్రాలు మొదలైన ద్రవ్యాలను హెూమగుండంలోకి ఆహుతిగా సమర్పించి యాగపూర్ణాహుతి కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగింది. అనంతరం వసంతోత్సవం జరిపించబడింది. వసంతోత్సవం తరువాత చండీశ్వరస్వామికి సరస్వి పుష్కరిణిలో శాస్త్రోక్తంగా అవబృథస్నానం నిర్వహించారు.

**సదస్యం-నాగవల్లి**

సంక్రాంతి బ్రహ్మోత్సవాలలో భాగంగా సాయంత్రం స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణ మండపంలో సదస్యం, నాగవల్లి కార్యక్రమాలు జరిపించారు. సదస్యం కార్యక్రమంలో వేదపండితులచే వేదస్వస్తి, నిర్వహించబడింది. నాగవల్లి కార్యక్రమంలో సంక్రాంతి పర్వదినాన్న కల్యాణోత్సవం జరిపించబడిన అమ్మవారికి ఆగమశాస్త్రం సంప్రదాయం మేరకు మెట్టెలు,నల్లపూసలను సమర్పించారు.



.పుష్కరిణిలో శాస్త్రోక్తంగా అవబృథస్నానం నిర్వహిస్తున్న దృశ్యం

**ధ్వజావరోహణ :** బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ ప్రాంగణంలో సాయంకాలం ధ్వజావరోహణ కార్యక్రమం జరిపించారు. ఈధ్వజావరోహణ కార్యక్రమంలో ఉత్సవాల మొదటిరోజున బ్రహ్మోత్సవ ప్రారంభ ధ్వజస్తంభంపై ఆవిష్కరింపజేసిన ధ్వజపటం అవరోహణ చేయబడుతుంది.

**నేటితో ముగియనున్న సంక్రాంతి బ్రహ్మోత్సవాలు**

శ్రీశైలం క్షేత్రంలో వైభవంగా నిర్వహిస్తున్న సంక్రాంతి బ్రహ్మోత్సవాలు గురువారంతో ముగియనున్నాయి. శ్రీస్వామి అమ్మవార్లకు అశ్వవాహనసేవ, ఆలయ ఉత్సవం జరిపించబడుతుంది.ఆ లయ ఉత్సవం అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్లకు పుష్పోత్సవం, ఏకాంతసేవ, శయనోత్సవం జరిపించబడుతాయి.



చండేశ్వర స్వామికి పూజలు నిర్వహిస్తున్న చైర్మన్ చక్రపాణి రెడ్డి, ఈవో పెద్దిరాజు దంపతులు

## కార్మికులకు అండగా టిజివి ట్రేడ్ యూనియన్

(మొదటిపేజీ తరువాయి)

దేశంలో ఏ పారిశ్రామికవేత్త కార్మికుల కోసం సొంతంగా ట్రేడ్ యూనియన్ ఏర్పాటు చేయలేదని చెప్పారు. కార్మికులకు అండగా ఉండి, వారి జీవితాలు బాగుండాలన్న మంచి ఉద్దేశంతో తన తండ్రి టి.జి వెంకటేష్ ఈ ట్రేడ్ యూనియన్ ఏర్పాటు చేశారని తెలిపారు. టిజివి ట్రేడ్ యూనియన్ స్థాపించినప్పటి నుండి నేటి వరకు కార్మికులకు ఎన్నో విధాలుగా అండగా ఉన్నట్లు తెలిపారు. ఇక తన తండ్రి ప్రజలకు ఎంతో సేవ చేశారని.. ఆయన అడుగుజాడల్లోనే తాను కూడా నడుస్తున్నట్లు చెప్పారు. ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజా సేవ కోసమే రాజకీయాల్లో పోటీ చేస్తున్న తనను వచ్చే ఎన్నికల్లో గెలిపించాలన్నారు. తాము ఒకరికి సహాయం చేయడమే తప్ప.. ప్రజల సొమ్ము ఆశించబోమన్న విషయం గుర్తించాలని ఆయన కోరారు. ట్రేడ్ యూనియన్ నాయకులు, సభ్యులందరూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని చెప్పారు. సొంతూరైన కర్నూలు ప్రజలు కష్టాలు పడకూడదని తామెప్పుడూ కోరుకుంటామన్నారు. తనను గెలిపిస్తే కర్నూల్లో ఉన్న ప్రతి ఒక్కరి భవిష్యత్తు బాగుండేలా చేస్తానని చెప్పారు. నగరంలోని చిల్డ్రన్స్ పార్కుతో పాటు, బిర్లాగేటు వద్ద చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని బ్రతికే వారిని అక్కడి నుంచి తొలగించి వారిని రోడ్డున పడేశారన్నారు. తాము అధికారంలో ఉండింటే ఇలాంటి పరిస్థితి రాకుండా మున్సిపాలిటీకి ఆదాయం తేవడంతో పాటు చిన్న వ్యాపారస్తులకు న్యాయం చేసేవాళ్లమన్నారు. ఇవన్నీ గమనించి వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించేందుకు కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో టిజివి ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బాలయ్య, గౌరవ అద్యక్షుడు శేషగిరిశెట్టి, చిన్న వ్యాపారస్తుల సంఘం నగర అధ్యక్షుడు జూటూరు రవి, అనుబంధ సంఘాల నాయకులు నరసింహులు, ఏసు, తిమ్మప్ప, రాఘవేంద్ర, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన రైల్వే జీఎం

(మొదటిపేజీ తరువాయి)

లోకో పైలట్ మరింత క్రమశిక్షణగా పనిచేయాలని ప్రయాణీకుల సంక్షేమం దృష్టిలో ఉంచుకోవాలని సూచనలు ఇచ్చారు. సిబ్బంది పనితీరును పనివేళలను సంబంధిత అధికారి రవిప్రకాష్‌తో అడిగి తెలుసుకున్నారు. అనంతరం నంద్యాల-ఎర్రగుంట్ల రైల్వేలైన్ పరిశీలన కోసం తరలివెళ్లారు. ఆయన వెంటనే గుంటూరు డివిజన్ మేనేజర్ శ్రీనివాసరావు, గుంతకల్లు డివిజన్ గుంటూరు, గుంతకల్లు రైల్వే డివిజన్ అధికారులు, నంద్యాల స్టేషన్ మేనేజర్ దొరస్వామి, ఆర్‌పీఎఫ్ సిబ్బంది ఉన్నారు.

## వరదలా కర్ణాటక మద్యం..!

(మొదటిపేజీ తరువాయి)



ఓ గ్రామంలో ఖాళీ కర్ణాటక మద్యం ప్యాకెట్లు

వారి ఖాతాకు ఎంత జమ అవుతుందో మరీ. ప్రతి గ్రామానికి ఒక పోలీసును నియమించారు. అంతేకాకుండా సచివాలయంలో మహిళా పోలీసు కూడ ఉంటారు. వీరికి సమాచారం ఉంటుంది కదా మరీ., ఈ అక్రమ మద్యం విక్రయాలు ఎందుకు నియంత్రించడం లేదో ఆ భగవంతుడికే ఎరుక... నిత్యం వాహనాల తనిఖీపై పెట్టే శ్రద్ధ అక్రమ మద్యంపై ఎందుకు పెట్టడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులకు కర్ణాటక నుంచి మద్యంతో గ్రామాలకు వెళ్లే వాహనాలు కనిపించడం లేదా... కనిపించినా రైట్ రైట్ అంటున్నారా.. ఏది ఏమైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి మద్యం మత్తులో ఉన్న గ్రామాలను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని మందుబాబుల కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న మేర కర్ణాటక మద్యాన్ని నియంత్రించకుంటే సమస్యలు తప్పవని పలువురు మేధావుల వాదన.

## బీపీడీపీ కింద రెండు రోజుల శిక్షణా కార్యక్రమం

**కౌతాళం, మేజర్‌న్యూస్:** మండలకేంద్రమైన కౌతాళంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనంలో మండలస్థాయిలో సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులకు బ్లాక్ పంచాయత్ డెవలప్‌మెంట్ ప్లాన్ (బీపీడీపీ) కింద రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ సుబ్బరాజు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఈ శిక్షణలో కార్యాలయపు పరిపాలనాధికారి సత్యన్న, ఏఓ శేషాద్రి, మండల ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ నాగమల్లయ్య, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు యోగేశ్వర్‌రెడ్డి, అబ్దుల్‌వహీద్, మంజునాథ్, నగేష్, శ్రీరాములు, శివప్ప, ఆంజనేయులు, డిజిటల్ అసిస్టెంట్స్ హాజరయ్యారు. పంచాయతీల అభివృద్ధి, గ్రామాల్లో చేపట్టాల్సిన మౌలిక వసతుల కల్పనపై చర్చించడం జరిగిందని ఎంపీడీఓ తెలిపారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ సుబ్బరాజు

## వైసీపీలో బిసి మహిళలకు మొండిచెయ్యి..?

(మొదటిపేజీ తరువాయి)

మురళిధర్‌రెడ్డి, ఎస్వీ మోహన్‌రెడ్డి తదితరులు పోటీలో ఉన్నారు. అలాగే ఎమ్మిగనూరు నుండి పోటీ పడిన బుట్టా రేణుకకు కూడా చివరి వరకు అవకాశం వచ్చినట్టే వచ్చిపార్టీలో ఎవరికి తెలియని మాచాని వెంకటేష్‌కు ఇచ్చారు.అయితే ఆలూరు వైసిపి టికెట్ కచ్చితంగా మహిళలకు కేటాయిస్తారనే నమ్మకం వైసిపి నాయకులకు ఉండేది.ఎందుకంటే టిడిపిలో మహిళలకు గతంలో కేటాయించారు కాబట్టే ఈసారి వైసిపిలో కూడా ఆలూరు టికెట్ మహిళలకు ఇవ్వాలని సిఎం జగన్ స్వయంగా చెప్పడంతో కప్పట్రాళ్ల బొజ్జమ్మతో పాటు బళ్లారిశశికళ కృష్ణమోహన్, హిమవర్షారెడ్డి, దేగులపాడు హేమలత తదితర మహిళా నాయకురాళ్లు ఆలూరు వైసిపి టికెట్‌పై అశలు పెట్టుకున్నారు.ఇందులో తెర్నేకల్ హిమవర్షారెడ్డి తప్ప అందరూ బిసి వర్గానికి చెందినవారే.అయితే ఉన్నట్టుండి రాజకీయ సమీకరణాలు మారి టికెట్ ఆశలు పెట్టుకున్న బిసి మహిళలకు కాదని బిసి పురుషులకు కేటాయించారు. అలాగే పార్లమెంటు స్థానం కూడా బిసి పురుషులకు కేటాయించడం అందునా బిసిలలో 136 కులాలు ఉండగా ఒకే సామాజికవర్గానికి ఒకే మండలానికి చెందిన ఇద్దరి నాయకులకు టికెట్లు కేటాయిచడం శోచనీయం.ఎంపి స్థానం అయినా గతంలో మాదిరి బిసిమహిళలకు కేటాయించాల్సి ఉండాల్సిందని ఎందుకంటే ప్రస్తుత మంత్రిజయరాం ఎంపిగా పోటీ చేసేందుకు అంత సుముఖతగా లేదని వైసిపి శ్రేణులు చర్చించుకుంటున్నారు.జిల్లాలో ఎమ్మిగనూరు టికెట్ ఆశించిన మహిళా అభ్యర్థి బుట్టా రేణుకకు కూడా జగనన్న మొండిచేయి చూపడం అలాగే ఆలూరు టికెట్‌ను గట్టిగాఆశించిన కప్పట్రాళ్లబొజ్జమ్మకు టికెట్ చేజారిపోవడంతో జగనన్న వారికి ఎంఎల్‌సి లేక ఇతర పదవి ఏదైనా వారికి కట్టబెడతారా అని చర్చిస్తున్నారు. వారి కుటుంబం 30 ఏళ్లు టిడిపి కోసం కృషి చేసినా ఆ పార్టీలో వారికి సరైన గుర్తింపు ఇవ్వలేదు. దీంతో ఐప్యాక్ టీమ్,వైసిపి నాయకులు స్వయంగా బొజ్జమ్మను సంప్రదించి జగనన్నతో కలిపి తగిన ప్రాధాన్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.అయితే పెద్దలు అమర్‌నాథ్‌రెడ్డి,రామసుబ్బారెడ్డిలు కూడా ముందుగానే కప్పట్రాళ్ల బొజ్జమ్మకు టికెట్ వస్తుందని ఊహించి శభాకాంక్షలు చెప్పినట్లు సమాచారం. ఎందుకంటే కోట్ల కుటుంబానికి పోటీగా వైరివర్గమైన కప్పట్రాళ్ల బొజ్జమ్మ అయితే బాగుంటుందని అందునా పార్టీలో చేరినప్పుడు వారికి భద్రతా సిబ్బందిని ఇచ్చి ఆలూరును చూసుకోమని చెప్పడం, కోట్ల కుటుంబం టిడిపిలోకి రావడంతో బొజ్జమ్మ గతంలో వైసిపికి ఎలాంటి లాభాపేక్ష లేకుండా మద్దతు పలికిందని గ్రహించి అందునా ఆలూరు నియోజకవర్గంలో మహిళలకు ఎక్కువ శాతంలో ఉన్నదున జగన్ ఈసారి ఆలూరు టికెట్ మహిళలకు ఇస్తారని ప్రచారం జరిగింది.అయితే ఉన్నట్టుండి కురువ సామాజికవర్గం నుండి బళ్లారి శశికళ కూడాపోటీలో నిలిచింది.అయితే వైసిపి అధిస్టానం జిల్లాలో బిసిమహిళలకు మొండిచేయి చూపడంతో చేసేదేమిలేక మిన్నకుండిపోయారు. నాఅక్క చెల్లెమ్మలకు పెద్దన్నగా తోడునీడగా ఉంటానని సభలలో చెప్పే జగన్ అసెంబ్లీ టికెట్‌ల విషయంలో మాత్రం పురుషుల పచ్చపాతిగా మారాడని అందునా బిసిలపై ఎక్కువ ప్రేమచూపే వైసిపి పార్టీ బిసి మహిళలు అయిన కప్పట్రాళ్ల బొజ్జమ్మ, బుట్టా రేణుక, శశికళతో పాటు ఇతర మహిళలకు మొండిచేయి చూపారనుటలో ఎలాంటి సందేహం లేదు. ఇటీవల వైఎస్ జగనన్న మహిళలపై కరుణ చూపడం లేదు. ఎందుకంటే అంగన్‌వాడి మహిళలు గత 37 రోజులుగా నిరసనలు చేపడుతున్నా ఇంతవరకు వారితో చర్చలు కూడా జరపలేదని అలాగే సజ్జల కూడా మహిళల ఓట్లు తమకు వద్దని బాహటంగా చెబుతున్నట్లు తెలుస్తుంది.ఏది ఏమైనా వైసిపి అదిష్టానం కర్నూలు జిల్లాలో బిసిమహిళలకు కనీసం రెండు స్థానాలలో అవకాశం కల్పించాలని మహిళలు కోరుతున్నారు.



వైసిపి జిల్లా మహిళా సంఘం అద్యక్షురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మ



మాజీ ఎంపి బుట్టా రేణుక

# గుండెపోటుతో టిడిపి నాయకుడు రామసుబ్బారెడ్డి మృతి

**వేరువేరుగా నివాళులర్పించిన భూమా అఖిలప్రియ , భూమా కిషోర్ రెడ్డి, భూమా బ్రహ్మానంద రెడ్డి, ఏవి సుబ్బారెడ్డి..**

**ఆళ్ళగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని రుద్రవరం మండలం ముత్తలూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రామ సుబ్బారెడ్డి (50) మంగళవారం గుండెపోటు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ముత్తలూరు గ్రామానికి వెళ్లి రామసుబ్బారెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. రామసుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను పరా మర్శించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, బివి రామిరెడ్డి, బిజెపి బాధ్యులు భూమా కిషోర్ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, ప్రముఖ న్యాయవాది పి సూర్య నారాయణ రెడ్డి ముత్తలూరు గ్రామం చేరుకుని రామ సుబ్బారెడ్డి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి: ఏపీటీఎఫ్ డిమాండ్


మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) ను తక్షణమే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నగిరి. శ్రీనివాసులు, సీనియర్ నాయకులు కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.మరియానందం రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఏపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు బి. మాధవ స్వామి అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిపిఎస్ను రద్దు చేయాలని ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆందోళనలు చేస్తుంటే అంత కంటే ప్రమాదకరమైన గ్యారెంటీ పెన్షన్ స్కీం (జిపిఎస్)ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడం దుర్మార్గమైన విధానమని వారు ఆరోపించారు. కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ మరియు జిపిఎస్ లను తక్షణమే ఉపసంహరించుకొని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. జిడ్డీ పిఎఫ్ లోన్లు రెండు రోజుల క్రితము కొద్ది మందికి మాత్రమే వారి అకౌంట్కు జమ అయ్యాయని మిగతా వారికి కూడా తక్షణమే చెల్లించాలని అలాగే ఏపీ జిఎల్ఐ లోన్లు , సరెండర్ లీవు నగదు తదితర ఆర్థిక బకాయిలను ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు చెల్లించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడి టీచర్లు, సహాయకులు 37 రోజుల నుండి సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం సరైన విధంగా స్పందించడం లేదని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వారికి జీతాలు పెంచాలని అలాగే రిటైర్మెంట్ అనంతరం ఐదు లక్షల రూపాయల గ్రాంట్యుటీ తో పాటు సగం వేతనం పెన్షన్ గా ఇవ్వాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు ఇవ్వాలని తదితర డిమాండ్లను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సాంబశివుడు, జిల్లా కార్యదర్శులు మల్లెల పుల్లయ్య, ఆవుల మునిస్వామి, ఎం. పవన్ కుమార్, జిల్లా మహిళ కార్యదర్శి ఇరగన బోయిన బేబీ రాణి, నాయకులు మానపాటి రవి , నగిరి వెంకటేశ్వర్లు,టి.గోపాలకృష్ణ,ఎన్.సి మద్దిలేటి, జె. వై. కృష్ణమూర్తి, ఎం. నరసింహులు, వై.విజయ్ కుమార్, బి. వెంకటరమణ, ఖలీల్, రమణ యాదవ్ కాసిం సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవులకు సీటు కేటాయించకపోతే పార్టీలకు గట్టిగా బుద్ధి చెబుతాం

**చట్టసభల్లో యాదవుల గొంతునొక్కితే సహించం.. కర్నూలు ఎంపీ టికెట్ యాదవులకు ఇవ్వాలి**



**కోడుమూరు,మేజర్ న్యూస్ :** చట్ట సభలలో యాదవుల గొంతుక వినిపించకుండా పార్టీలు యాదవులకు తీరని అన్యాయం చేస్తున్నారని యాదవ సంఘం ప్రచార కార్యదర్శి మల్లికార్జున యాదవ్ అన్నారు. కర్నూలు పార్లమెంట్ టికెట్ యాదవులకి కేటాయించాలని లేనిపక్షంలో ఆ పార్టీలను ఓడించేందుకు యాదవులంతా ఐక్యమవుతామని కోడుమూరు యాదవ సంఘం నాయకులు స్పష్టం చేశారు. బుధవారం కోడుమూరులోని రామాలయం దేవాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి ఎన్నికల్లో యాదవులకు సీట్లు కేటాయిస్తామని పార్టీలు చెప్పడం ఆపదవిని ఆ పార్టీలను గెలిపించడం యాదవులకు పరిపాటిగా మారిందని నమ్మిన వారిని మోసం చేసే వంశం యాదవ వంశం కాదని అయితే రాజకీయ పార్టీలు యాదవులను ఎన్నికల్లో కరేపాకుల వాడుకొని ఎన్నికల తర్వాత మొండి చేయి చూపించడం పరిపాటిగా మారిందని విమర్శించారు. కర్నూలు ఉమ్మడి జిల్లాలో గడచిన 40 సంవత్సరాలుగా ఒక ఎమ్మెల్యే సీటు కూడా ఏ పార్టీ కూడా కేటాయించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికే వైసీపీ పార్టీ యాదవుల్ని మోసం చేసిందని విమర్శించారు. కర్నూలు ఉమ్మడి జిల్లాల్లో ఏడు లక్షల ఓట్లు జనాభా గలిగిన యాదవులకు ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడం వైసీపీ పార్టీ బీసీలపై ఎంత చిత్తశుద్ధి చూపుతోందో అర్థమవుతుందని విమర్శించారు. ఇప్పటికైనా టిడిపి,జనసేన పార్టీలైన ఉమ్మడి జిల్లాలో యాదవులకు టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కర్నూల్ టిడిపి పార్లమెంటు టికెట్ ను లక్కీటు బ్రదర్స్ రాంపుల్లయ్య యాదవ్ కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 45 సంవత్సరాలుగా సుదీర్ఘ రాజకీయ జీవితంలో అనుభవం ఉన్న నాయకులని అదేవిధంగా కర్నూలు జిల్లాలో ఎన్నో కుటుంబాలను ఆదుకున్న చరిత్ర వారు ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కోడుమూరు యాదవ సంఘం నాయకులు తిరుమల యాదవ్ శంకర్ యాదవ్ రాజు యాదవ్ రామచంద్రుడు యాదవ్ మధు యాదవ్ శ్రీనివాసులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతోనే గ్రామంలో అభివృద్ధి

**ఓర్వకల్లు ,మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే చొరవతోనే గ్రామంలో అభివృద్ధి జరుగుతుందని వైసిపి నాయకులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పూడిచెర్ల గ్రామంలో ఎంపిటిసి వైసిపి నాయకులు మహేశ్వర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామానికి చెందిన రాజన్న అనే వ్యక్తికి ఐపాక్ సర్వే అంటూ కాల్ చేసి సర్వే నిర్వహించారని అందుకు గ్రామంలో అభివృద్ధి జరగలేదని వైసిపి నాయకులమైన మేమే గ్రామంలో ఏం చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నామని ఆ సర్వే వారితో మాట్లాడారని టీడీపీ నాయకులు మంగళవారం కొన్ని పత్రికలలో చానల్లో ప్రచారం చేయడం జరిగిందని అన్నారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోదరులకు సంక్షేమ పథకాల ద్వారా 25 కోట్ల 71 లక్షలు అందాయని మరియు గ్రామ అభివృద్ధికి రెండు కోట్ల 42 లక్షలు మంజూరు చేయడం జరిగిందని జగనన్న కాలనీకి సంబంధించిఇళ్ల పట్టాలు మంజూరు చేశారని నాడు నేడు పనుల ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేశారని ఇదంతా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి చొరవతోనే జరిగిందని వారు తెలిపారు ప్రతిపక్ష పార్టీ నాయకులు కానీ ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని తెలుసుకొని మాట్లాడాలని అందుకు ఆధారాలు ఉన్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యేను జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుంటామని వారన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సోమశేఖర్ ఆధామ్ ఖాదర్ బాషా హరినాథ్ రెడ్డి నారాయణరెడ్డి కాశన్న తదితరులు పాల్గొన్నారు.






# పండక్కి వెళ్లి వచ్చే లోపల ఇంట్లో చోరీ

**కర్నూల్ క్రైమ్, మేజర్ న్యూస్ :** కర్నూలు నగరంలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వెంకయ్య నగర్లో తాళం వేసిన ఇంటిని తాళం పటగులగొట్టి దొంగలు దోచుకున్న సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. వెంకయ్య నగర్లో నివాసం ఉంటున్న రాజశేఖర్ రెడ్డి అనే వ్యక్తి సంక్రాంతి పండుగ సందర్భంగా మూడు రోజుల క్రితం ఎనగండ్ల గ్రామానికి కుటుంబ సమేతంగా వెళ్ళాడు. అతను తిరిగి వచ్చేలోపు మంగళవారం రాత్రి 11 గంటలకు ఇంటికి వెళ్ళగా దొంగలు పడి ఇంట్లో ఉన్న ఆరు తులాల బంగారు నగలను దోచుకెళ్ళినట్లు రాజశేఖర్ రెడ్డి గుర్తించాడు. దొంగతనం జరిగిందని గమనించిన రాజశేఖర్ రెడ్డి వెంటనే స్థానిక నాలుగో పట్టణ పోలీసులకు సమాచారం అందించాడు.విషయం తెలుసుకున్న పోలీసులు బాధితుడి ఇంటికి వెళ్లి దొంగతనం జరిగిన విధానాన్ని చూసి ఇంటి పక్కల వాళ్లను విచారించి రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు నాలుగవ పట్టణ ఎస్ఐ సునీల్కుమార్తెలిపారు.రాజశేఖర్రెడ్డివృత్తిరీత్యా మెడికల్రేపుగా కొనసాగుతున్నాడు.

# జీవితం పై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

**కర్నూల్ క్రైమ్, మేజర్ న్యూస్ :** కర్నూల్ నగరానికి చెందిన తెలుగు శేఖర్ (34) అనే వ్యక్తి జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్న సంఘటన వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖందేరి వీధిలో నివాసముంటున్న తెలుగు శేఖర్ అనే వ్యక్తి వృత్తిరీత్యా పెయింటర్గా పని చేస్తూ జీవనం కొనసాగించేవాడు. బుధవారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో పేస్ట మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న బంధువులు,స్థానికులు హుటాహుటీనా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు మృతుని ఇంటి వద్దకు వెళ్లి పరిసరాలను పరిశీలించి,చుట్టూ ప్రక్కల వారిని విచారించి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి మృతుని భార్య లలితమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ పోలీసులు తెలిపారు.

# ఇద్దరు మట్కా బీటర్లు అరెస్ట్

**రూ.22వేలు నగదు, 20 మద్యం బాటిళ్లు స్వాధీనం**

**కర్నూల్ క్రైమ్, మేజర్ న్యూస్ :** నగరంలోని బుధవార్ పేట ఇందిరా గాంధీ నగర్కు చెందిన ఇద్దరు మట్కా బీటర్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి నగదు, మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు నాలుగో పట్టణ ఎస్సై మోహన్ కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు గత కొంతకాలంగా తెలంగాణ నుంచి బుదార్పేటకు చెందిన షబ్బీర్ ఇందిరా గాంధీనగర్కు చెందిన మన్యం అనే ఇద్దరు వ్యక్తులు తెలంగాణ మద్యం విక్రయంతో పాటు స్థానికంగా మట్కా కూడా నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు బుధవారం స్థానిక మార్కెట్ యాడ్ గేటు వద్ద మట్కా నిర్వహిస్తూ మద్యం బాటిళ్లను విక్రయిస్తున్న వారి పై ఎస్సై తన సిబ్బందితో దాడి చేసి నిందితుల వద్ద నుండి 20 మద్యం బాటిల్లను, మట్కా చీటీలను రూ. 22,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మద్యం బాటిళ్ల విలువ 7వేల రూపాయలు ఉంటుందని తెలిపారు.

# 26 లీటర్ల నాటుసారా స్వాధీనం

**ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ రిమాండ్**

**కర్నూల్ క్రైమ్, మేజర్ న్యూస్ :** కర్నూల్ నగరంలోని బంగారుపేటకు చెందిన నాటు సారా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు రెండవ పట్టణ పోలీసులు తెలిపారు.వారు తెలిపిన వివరాల మేరకు బంగారు పేటకు చెందిన జనాజీ, ప్రసాదులు ఆనంద్ టాకీస్ వద్ద నాటుసారా విక్రయిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి చేసి 26 లీటర్ల నాటు సారాను స్వాధీన పరచుకుని ఇద్దర్ని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు రెండో పట్టణ పోలీసులు తెలిపారు

# కల్తీ నూనె ఆయిల్ డిపోను సీజ్ చేయాలి


మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణ సమీపంలో కలుగట్ల రోడ్డులో ఉన్న కల్తీ నూనెతో అమాయక ప్రజలకు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అమరావతి ఆయిల్ డిపోను తక్షణమే సీజ్ చేసి యజమానాన్ని అరెస్టు చేయాలని సీపీఐ నాయకులు రంగన్న,జబ్బార్లు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. ప్రజలు ఈ కల్తీ నూనె వాడడం వల్ల ప్రజలకు అనేక రోగాలు సంభవించడంతోపాటు చర్మవ్యాధులు రావడం జరుగుతుందని వారు తెలిపారు. పట్టణంలో కల్తీ నూనె ను విక్రయిస్తే సంబంధిత అధికారులు తనిఖీ చేస్తే దొరికిపోతామని భావించి ఊరు బయట అమరావతి ఆయిల్ డిపో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తనిఖీకి చేయడానికి ఏ అధికారి ముందుకు రావడం లేదని, కల్తీ నూనె వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా వ్యాపారం కొనసాగుతుందని పేర్కొన్నారు. తక్షణమే తాహశీల్దార్ స్పందించి ఆయిల్ డిపోను తనిఖీ చేసి అక్కడి విక్రయించే నూనె పరీక్షించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు. సిపిఐ నాయకులు మల్లికార్జున గౌడ్, వీరేష్, విజయేంద్ర, శాంతప్ప,కాజా, నరసింహులు,తిమ్మయ్య పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో బాదుల్లా స్వామి సరిగెత్తు



స్వామివారిని ఊరేగింపుగా తీసుకెళ్తున్న దృశ్యం

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని పెద్ద దేవలాపురం గ్రామంలో చిన్న బాదుల్లా స్వామి, పెద్ద బాదుల్లా స్వామి, మునిమంద లింగమయ్య స్వామి వార్ల సరిగెత్తు భక్తి శ్రద్ధలతో కుల, మతాలకు అతీతంగా గ్రామ ప్రజలందరు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మూడు రోజులపాటు చిన్న బాదుల్లా స్వామి, పెద్ద బాదుల్లా స్వామి చావిడిలో కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామ ప్రజలే కాకుండా చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనార్థంకు వచ్చిన భక్తులు మొక్కులు తీర్చుకోవడం జరిగింది. మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం వేకువజాము వరకు స్వామివారికి మొక్కులు తీర్చుకొని భక్తులు కానుకలు సమర్పించుకున్నారు. బుధవారం సాయంత్రం మేళతాళాలు, డప్పు వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలందరు కలిసి ఊరేగింపుగా తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఆర్ యు వైస్ ఛాన్సలర్‌గా సుధీర్ ప్రేమ్ కుమార్

**కర్నూలు స్పోర్ట్స్ మేజర్ న్యూస్ :** రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా సుధీర్ ప్రేమ్ కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ శ్యామలరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్‌లోని జేఎన్టీయూలో మెకానిక్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న సుధీర్ ప్రేమ్ కుమారు రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్గా నియమించారు. ఈ మేరకు ఆయన త్వరలోనే బాధ్యతలు తీసుకొనున్నారు. సుధీర్ ప్రేమ్ కుమార్ వైస్ ఛాన్సలర్‌గా మూడు సంవత్సరాల పదవీకాలం ఉంటుందని ఉత్తర్వులు పేర్కొన్నారు.

## సినిమా థియేటర్ల పై చర్యలు తీసుకోవాలి



డీటీ శ్రీదేవికు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న సినిమా థియేటర్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని అటువంటి దానిపైచర్యలుతీసుకోవాలని విద్యార్థి సంఘం నాయకులు ఖాజా, కృష్ణలు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవికు వినతిపత్రంఅందజేశారు. వారు మాట్లాడుతూ, ఎటువంటి రెన్యువల్ లేకుండా అలాగే సరైన ఫైర్ సర్టిఫికెట్స్ గానీ, ఎలక్ట్రిక్ సర్టిఫికెట్స్, శానిటేషన్ సర్టిఫికెట్ లేకుండా అభిమానులు, ప్రేక్షకుల అభిమానాన్ని ఆసరాగా చేసుకుని పార్కింగ్ ఫీజు ఎక్కువ వసలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే థియేటర్లోనే కూల్డ్రింక్స్ స్నాక్స్ అధిక ధరలకు అమ్ముతున్నారని తెలిపారు. ప్రజల నడ్డి విరుస్తున్న ఇటువంటి థియేటర్స్‌ను సీజ్ చేయాలని వారు కోరారు.

# ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఆరోగ్యశ్రీ పై సమీక్ష సమావేశం



**కర్నూలుక్రైమ్,మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధనువంతరి హాల్‌లో వివి ధ విభాగాల అధికారులతో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వి.వెంకటరంగారెడ్డి ఆరోగ్యశ్రీ మరియు ఈ హాస్పటల్‌ల పై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలలో ఆరోగ్యశ్రీలో ప్రతి వారం ఇచ్చే టార్గెట్లను పూర్తిచేసి బెస్ట్ పర్ఫామెన్స్ చేసిన పీడియాట్రిక్, గ్యాస్ట్రోఎంటరాలజీ మరియు జనరల్ సర్జరీ ఆరోగ్య శ్రీ సేవలను బాగా చేసినందుకు ఆయా విభాగాల హెచ్.ఓడీలను అభినందించారు. అలాగే హాస్పిటల్ ఇంప్లిమెంటేషన్‌లో పీడియాట్రిక్స్ మరియు సైకియాట్రిక్ డిపార్ట్మెంట్ బెస్ట్ పర్ఫామెన్స్ చేసినందుకు హెచ్‌ఓడిస్‌లను అభినందిం చారు. ఆసుపత్రిలోని ఆరోగ్యశ్రీ ప్రీ ఆపరేష న్ రిజిస్ట్రేషన్ మరియు అప్రూవ్ చేయడానికి గల తేడా ఎందుకు అలాగే ప్రతి కేసు కూడా అప్రూవల్ అయ్యే విధంగా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలోని ఈ హాస్పిటల్ ఇంప్లిమెంటే షన్ రేడియేషన్ ఆంకాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, గైనిక్ విభాగాలలో మరింతగా ఇంప్లిమెం టేషన్ చేయాలని సంబంధిత హెచ్చోడిలకు తెలియజేశారు. ఆసుపత్రిలో త్వరలో సూపర్ స్పెషాలిటీ ఓపిలను ప్రతి రోజూ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి కర్నూలు వైద్య కళాశాల అడిషనల్ డి.ఎం.ఈ అండ్ ప్రిన్సిపాల్, డా.సుధాకర్, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్, డా.ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, డా.హరిచరణ్, ఆసుపత్రి సి.ఎస్.ఆర్.ఎం.ఓ డా.వెంకటేశ్వరరా వు, డిప్యూటీ సి.ఎస్.ఆర్.ఎం.ఓ డా.హేమనలిని, హెచ్చోడీస్, డా.శ్రీలక్ష్మి బాయ్, డా. రాధరాణి, డా.శ్రీనివాసులు, ఆర్.ఎం.ఓ డా.వెంకటరమణ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేట ర్స్, డా.శివబాల నగాంజన్, డా. కిరణ్ కుమార్, ఆసుపత్రి ఏడీ,శ్రీ.అనిల్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని కష్టాలు ఎదురైనా జగన్‌ని గెలిపించుకుందాం



**కోడుమూరు,మేజర్ న్యూస్:** ఎన్ని కష్టాలు ఎదురైనా సీఎం జగన్ ని రానున్న ఎన్నికల్లో గెలిపించుకుందామని వైసిపి రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మద్దయ్య కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డిలు అన్నారు బుధవారం పాత బస్టాండ్ ప్రాంతంలో దైవ సేవకుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని దాదాపుగా 150 మంది పాస్టర్లకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలో బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ఒక సీఎం జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని వారన్నారు. క్రిస్టియన్ కమ్యూనిటీకి కూడా చట్టసభలలో అవకాశం కల్పించాలని తమ వానిని వినిపించే అవకాశం ఇవ్వాలని అదేవిధంగా పాస్టర్లకు వేతనాలు అందేలా చేయాలని పాస్టర్లు డిమాండ్ చేశారు. ఆర్ ఆర్ డి సంజీవరాజు, డేవిడ్ సామెల్ వేణు మద్దిలేటి వెంకట రాముడు పాల్గొన్నారు.

## అటవీ శాఖ సిబ్బందికి మిషన్ల పంపిణీ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** నంద్యాల అటవీ శాఖ కార్యాలయంలో బుధవారం ఆవుల పుల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ హానర బుల్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఆవుల నారాయణరెడ్డి సొంత నిధులతో ప్రకాశం, నంద్యాల జిల్లాల అటవీశాఖ అధికారులు బిఎన్ఎన్ మూర్తి, అనురాగ్‌మీనాలు మంటలను ఆర్పుటకు 15 ఫైర్ బ్లోయర్‌లు, 14 గ్రాస్ కట్టర్‌లను అందజేశారు. వీటి విలువ రూ. 8లక్షలు ఉంటుందని ఆవుల నారాయణరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో హానరబుల్ వైల్డ్ లైఫ్ వార్డెన్ పువ్వాడి భాస్కర్, లాలం రమేశ్ గుప్తా, సూర్యనారాయణరెడ్డి, జాకీర్ హుశేన్‌లు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీ అంటే బీసీల పార్టీ

**– వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం**

**– బీసీ నాయకులపై తప్పుడు కేసులు, అరాచకాలు**

**గడివేముల, మేజర్‌న్యూస్:** టిడిపి పార్టీ అంటే బీసీల పార్టీ అని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకు భవిష్యత్తు ఉంటుందని పాణ్యం మాజీ ఎమ్మెల్యే, పాణ్యం టిడిపి ఇంచార్జి గౌరు చరితా రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జయహో బీసీ సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా నంద్యాల టిడిపి పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డి, నంద్యాల టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, నందికొట్కూరు టిడిపి ఇంచార్జి గౌరు వెంకట రెడ్డి దంపతులు, రాష్ట్ర గొర్రెల పెంపకం చైర్మన్ నాగేశ్వరావు, నంద్యాల పార్లమెంట్ బీసీ అధ్యక్షులు బెస్త మల్లికార్జునలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జయహో బీసీ సభను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి బీసీలపై జరుగుతున్న దాడులు, అరాచకాల గురించి అవగాహన కల్పించడం కోసమే బీసీ సభను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు విదేశీ విద్య లేకుండా చేసిన దుర్మార్గుడు అన్నారు. తప్పుడు మార్గాల ద్వారా వైసీపీ ప్రభుత్వం గెలువడానికి ప్రయత్నం చేస్తుందని వారిని ఎదుర్కొనేందుకే ఈ సభను ఏర్పాటు చేశారు. కౌరవ సభనుండి గౌరవ సభలోకి తేవడానికే ఈ కార్యక్రమం అన్నారు. ఈ ప్రభుత్వంలో బీసీ లీడర్లు అయిన అచ్చంనాయుడు, కొల్లు రవీంద్ర, అయ్యన్న పాత్రుడు లాంటి వారిపై అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసమన్నారు. 1983లో టిడిపి పార్టీని ఎన్టీఆర్ స్థాపించి బీసీలకు కొత్త చట్టాలు తీసుకువచ్చారని రాజకీయాల్లో బీసీలకు ప్రాధాన్యత ఇచ్చారని స్థానిక సంస్థల్లో 20శాతం రిజర్వేషన్ కల్పిస్తే దానిని చంద్రబాబు నాయుడు 34శాతం పెంచారని కానీ దానికి జగన్ ప్రభుత్వంలో 24శాతంకు తగ్గించి బీసీలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో 75మంది హత్య గావించడం జరిగిందన్నారు. రాష్ట్రం వైసీపీ పాలనలో 20 ఏళ్లు వెనక్కి పోయిందని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యావసర వస్తువులు, కరెంటు బిల్లులు, టాక్సులు అన్నీ పెరిగాయని అన్నారు. పాణ్యం నియోజకవర్గంలోని ఓర్వకల్లు మండలానికి ఎయిర్‌పోర్టు, సోలార్ పార్క్, ఇండస్ట్రీయల్ హబ్ నారా చంద్రబాబు నాయుడు తీసుకువస్తే దానికి జగన్ ప్రభుత్వం విగ్రహాలు పెట్టి మేమే చేశామని అంటున్నారన్నారు. జగన్‌మోహన్ రెడ్డి మోడీ దగ్గరికి వెళ్లి ఆయన మీద వున్న మర్డర్ కేసులు, క్రిమినల్ కేసుల మీదనే మాట్లాడుతున్నారు కానీ స్పెషల్ స్టేటస్ గురించి మాట్లాడడం లేదన్నారు. జాబ్ క్యాలెండర్, మధ్యపాన నిషేదం అన్నీ మరచి రాష్ట్ర ప్రభుత్వమే మధ్యం అమ్మకాలను చూపించి బ్యాంకులలో రుణాలు తీసుకొని రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అధికారంలోకి వస్తే ప్రవేశపెడతారని బీసీలకే కాక ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని సూపర్ సిక్స్ పథకాలలో నాలుగు పథకాలు మహిళలకే ఎక్కువ ప్రాధాన్యత వుందని రాబోయే ఎన్నికలలో ఎమ్మె ల్యే, ఎంపీ అభ్యర్థుల ను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్రానికి మళ్లీ చంద్ర బాబు నాయుడును ముఖ్యమంత్రిగా చూడాలని అన్నారు. మండల టీడీపీ కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి, మండల టీడీపీ నాయకులు దుర్వేశి కృష్ణాయాదవ్, శ్రీను యాదవ్, బూజునూరు కెబి మల్లికార్జున, ఎస్ఏ.రఫిక్, డీవీఎన్ రాజు, సుభద్రమ్మ, వడ్డు లక్ష్మిదేవి, పంట రామచంద్రా రెడ్డి, మురళీధర్ రెడ్డి, గంజర్ల గణేష్‌రెడ్డి, గడివేముల సర్పంచ్ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గౌరు చరితారెడ్డి

# జగన్ ప్రభుత్వంలో రైతులకు కష్టాలు.. ఆత్మహత్యలు పెరిగాయి

**నరేంద్ర మోడీ ఇచ్చిన హామీల్లో ఒకటి అమలు కాలేదు..**

**గాలికి వదిలేసిన ఉద్యోగాల భర్తీల హామీ ..**

**2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం..**

**ఫిబ్రవరి మొదటి వారంలో కాంగ్రెస్ పార్టీలోకి వైఎస్ఆర్సీపీ నాయకుల భారీ చేరికలు..**

**కాంగ్రెస్ పార్టీ వాదులందరూ.. తిరిగి కాంగ్రెస్‌లోకి రావాలి**

**కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డీసీసీ అధ్యక్షులు మరియు ఏఐసిసి మెంబర్ జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని తొమ్మిదిన్నర సంవత్సరాలలో ఎన్డీఏ పరిపాలన పూర్తిగా గాడి తప్పిందని,రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధంగా తప్పు నిర్ణయాలతో పేద ప్రజలు రైతులు కార్మికుల జీవితాలను దుర్భరం చేసిందనిఆర్థిక రంగంలో చేసిన పొరపాట్లు తప్పుడు నిర్ణయాలతో యువత కోట్ల సంఖ్యలు ఉద్యోగాలు కోల్పోయారు కోట్లాదిమంది రైతులు ఆదాయం పడిపోయి అప్పుల్లో కూరుకుపోయారని నంద్యాల డిసిసి అధ్యక్షుడు లక్ష్మినరసింహ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కల్లూరులోని దామోదరం సంజీవయ్య కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బిజెపి చేసిన హామీల్లో ఒక్కటి నెరవేర్చలేదని విదేశాల్లో పోగుపడిన నల్లధనాన్ని వెనక్కి తెచ్చి ప్రతి ఒక్కరికి ఖాతాలో 15 లక్షలు డిపాజిట్ చేస్తానని పేద ప్రజలను మోసం చేశారన్నారు. అలాగే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలను కల్పిస్తున్నామని ఇచ్చిన హామీని గాలికి వదిలేసిన నరేంద్ర మోడీ బిజెపి కొద్దిమందికి మేలు చేసే ఆర్థిక విధానాలను బలవంతంగా రుద్దుతుందన్నారు. అతిపెద్ద రామ మందిరం పూర్తి కాకుండానే దేశంలో ఎవరు కూడా విగ్రహ ప్రతిస్థాపన చేయరు కానీ బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ రాజకీయంగా వాడుకోవడం కోసం హిందూ మతాన్ని వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో రైతుల కష్టాలు నష్టాలు పెరిగిపోయాయి రైతు కుటుంబాలు అత్యధికంగా అప్పులు పాలైన రాష్ట్రంలో దేశంలోని ఏపీ నెంబర్ వన్ స్థానంను ఆక్రమించిందని రైతు కుటుంబాలు పై ఎక్కువ అప్పులు ఉన్న రాష్ట్రాల్లో ఏపీ ప్రథమ స్థానం ఏపీలో 93% రైతు కుటుంబాలు అప్పుల కోరికపోయి జాతీయ సర్వే ఘనంగాల్లో రాష్ట్రంలో ఒక రైతు కుటుంబం పై సగటు 3 లక్షల రూపాయలు అప్పు ఉన్నట్లు తేలిందన్నారు. రైతులు అనధికార లెక్కల ప్రకారం 3000 మందికి పైకినే రైతులు ఆత్మహత్యలు పాల్పడ్డారని రైతుల ఆత్మహత్యలను జగన్ ప్రభుత్వం పూర్తిగా నమోదు చేయడం లేదన్నారు. రైతు భరోసా కేంద్రాలు అవినీతి కేంద్రాలుగా మారాయి ఏ పంటకు మద్దతు ధర దక్కడం లేదని , సున్నా వడ్డీ పథకం పంట నష్టపరిహారం క్రాప్ ఇన్సూరెన్స్ రాయలసీమలో డ్రిప్ ఇరిగేషన్ పథకాలు సరిగా అమలు కావడం లేదని లక్ష్మి నరసింహ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి బోయ రమణ మైనార్టీ జిల్లా అధ్యక్షులు పఠాన్ అబూ ఖాన్ పాణ్యం నియోజకవర్గం కోఆర్డినేషన్ సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే సాంబశివుడు ఎస్సీ సెల్ నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు నాగలింగం ఎస్సీ సెల్ కల్లూరు మండల అధ్యక్షులు శేఖర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మి నరసింహయాదవ్

## కె.యి శ్యాంబాబు సమక్షంలో టీడీపీలో చేరికలు



**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పోతుగల్లు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బోయ తలారి శ్రీ రాములు,బోమ కమ్మక్కగారి చిన్న లింగడు,పత్తికొండ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జీ కె.యి శాంబాబు సమక్షంలో పార్టీలోచేరారు.అలాగే బోయ సురేంద్ర,శీను, మధు,సూరిబాబు,బోయ కమ్మక్కగారి శివక్రిష్ణ,శేషాద్రి,రవీంద్ర,చిన్న సురేంద్ర, పెద్ద మాదులు,శుఖర్,గిడ్డయ్య,బ్రహ్మయ్య,రంగడు,రాజు,ఇంకా పలువురు వైసీపీని వీడి టీడీపీ లో చేరారు.ఈ సందర్భంగా కె.యి శాంబాబు మాట్లాడుతూ,టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంటు కార్య నిర్వాహక కార్యదర్శి ఆలంకొండ నబీ సాహెబ్,మండల ప్రధాన కార్యదర్శి యూ.గురుస్వామి,తెలుగు యువత అధ్యక్షులు బోయబొంతి రాళ్ళ రఫి,పోతుగల్లు గ్రామ నాయకులు ఈడిగ సోమలింగన్న,బోయ అంజినయ్య,చిన్న కౌలుట్ల,పెద్ద నాగేష్,ఇంకా పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ జగనన్నతోనే రాష్ట్రంలో సంక్షేమం సాధ్యం..

**– ఆలూరు వైసిపి ఇంఛార్జీ బుసినే విరుపాక్షి..**



రాంపురం రెడ్డి సోదరులుతో ఆలూరు వైసిపి ఇంఛార్జీ విరుపాక్షి

**ఆలూరు,మేజర్‌న్యూస్‌:** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు,అభివృద్ధి సాధ్యమని ఆలూరు వైఎస్సార్సీపి ఇంచార్జి బుసినే విరుపాక్షి అన్నారు.మంగళవారం మంత్రాలయం నియోజకవర్గం రాంపురం గ్రామంలో జరిగిన శ్రీ రామలింగేశ్వరస్వామి రథోత్సవంలో రాంపురం రెడ్డి సోదరులు ఎంఎల్ఏలు బాలనాగిరెడ్డి,సాయిప్రసాద్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, సీతారామిరెడ్డిలతో కలిసి రథోత్సవ ఉత్సవాలలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్టంలో అమ్మలు, అక్క,చెల్లెల్లు ఇలా ప్రతి ఒక్కరు సంతోషంగా ఉన్నారంటే అది జగనన్న చలువేనన్నారు. రాష్ట్రంలో అమ్మ ఒడి,చేయూత,విద్యాదీవెన,వృద్దాప వితంతు పెన్సన్‌లతో పాటు పలు సంక్షేమ పథకాలు అందించారని దానితో పాటు జగనన్న ఇళ్లు,ఆరోగ్యశ్రీ ఇలా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించి వారికి అండగా నిలిచారన్నారు.కర్నూలు జిల్లాలో ఎల్లారెడ్డి రాంపురం రెడ్డి సోదరులు అంటే ఉమ్మడి కుటుంబానికి నిదర్శనాలు అని వారిలాగే తమ కుటుంబం కూడా ఇప్పటకి ఉమ్మడిగా ఉందని అన్నారు.వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఘన విజయం సాదిస్తుందని వారు అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు అప్రమత్తంగా ఉండి వాహనాలు నడపాలి



మాట్లాడుతున్న డిపో మేనేజర్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** మద్యం సేవించి, చరవాణి మాట్లాడుతూ వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయని అందువలన ప్రతి డ్రైవర్లు అప్రమత్తతో వాహనాలు నడపాలని ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపో మేనేజర్ అమర్నాథ్, ట్రాఫిక్ ఎస్ఐ రమేష్ బాబులు పేర్కొన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆర్టీసీ డిపోలో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దూరాలవాట్లకు బానిసలమైతే ఒక్క క్షణంలో ప్రమాదాలకు గురై తమ కెరీర్ లో రెడ్ మార్క్ పడుతుందని అలా కాకుండా జాగ్రత్తగా బస్సులను నడిపి అందరూ ప్రమాద రహిత డ్రైవర్లుగా ఉండాలని సూచించారు. డ్రైవర్ తప్పిదం, నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగి ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతే వారి మీద ఆధారపడిన కుటుంబాలు రోడ్డు పాలైతాయని అందువల్ల డ్రైవర్లు అత్యంత జాగ్రత్తతో వాహనాలను నడపాలని సూచించారు. ఆర్టీసీ సిబ్బంది పంపాపతి, గంగప్ప, నాగరాజు, రఫీ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీసీ



వెంకయ్యనాయుడుతో మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి క్రిష్ణవేణి డైరెక్టర్‌ల సారధ్యంలో నర్సారావుపేట పట్టణంలోని కె.రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవానికి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు బాజీరావు ఆహ్వానం మేరకు హాజరయ్యారు. ఈ ప్రారంభోత్సవానికి మాజీ ఉప రాష్ట్రపతి శ్రీ వెంకయ్యనాయుడు, ఎమ్మెల్యే బుల్లిపాళ్ల నరేంద్ర, కన్నా లక్ష్మీనారాయణ, జి.వి ఆంజనేయులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఉప రాష్టపతి వెంకయ్యనాయుడుతో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ముచ్చటించారు.

## 22న అయోధ్య రాముని ప్రాణపతిష్ట వేడుకలు

**బనగానపల్లెరూరల్,న్యూస్‌:**

ఈ నెల 22న అయోధ్య నగరంలో శ్రీరామ ఆలయ నిర్మాణం మొదటి అంతస్తులోని శ్రీరామ చంద్రమూర్తి బాలరాముని విగ్రహ ప్రతిష్ట పురస్కరించుకొని అయోధ్య శ్రీరామతీర్థ ట్రస్ట్ ఆదేశాల మేరకు బనగానపల్లె పట్టణంలో గల శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం , అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రాణప్రతిష్ట వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆంజనేయస్వామి దేవాలయంలో ఉదయం 7గంటల నుండి సీతారామలక్ష్మణ మూలవిరాట్‌లకు పంచామృతాభిషేకాలు ప్రత్యేక పూజలు, అయ్యప్పస్వామి ఆలయం నందు గురూజి రామశేషయ్య వారిచే శ్రీరాముల ప్రసంగం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## వైయస్ షర్మిల నియామకంతో ఎన్ఎస్ యు ఐ సంబరాలు



**కర్నూల్ క్రైమ్, మెజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల నియమితులైన సందర్భంగా బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు రాష్ట్ర కాంగ్రెస్. ఎన్ఎస్ యు ఐ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎం,నాగమధు యాదవ్ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె బాబురావు మాట్లాడుతూ వైయస్ షర్మిలమ్మ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికారం దిశగా పయనిస్తుందని షర్మిలమ్మ నాయకత్వంలో ఇతర పార్టీల నుండి కాంగ్రె స్ పార్టీలోకి వలసలు మొదలవు తున్నాయ ని వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీ రాష్టంలో పూర్వ వైభవం సంతరించు కుంటుందని బాబురావు ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర ఎన్ఎస్యుఐ అధ్యక్షులు నాగ మధు యాదవ్ మాట్లాడుతూ వైయస్ షర్మిలమ్మ నాయకత్వంలో రాష్టంలో కాం గ్రెస్ పార్టీకి బలం పుంజుకుంటుందని నాయకులకు కార్యకర్తలకు మనోధైర్యం ఏర్పడిందని కాంగ్రెస్ ముఖ్యమంత్రి దివంగ త డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె గా షర్మిలమ్మకి ఎంతో గుర్తింపు ఉందని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎంతవరకైనా పోరాడే శక్తి షర్మిలమ్మ ఉందని నాగమధు యాదవ్ గారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ ,ఐఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎన్ఎస్ యుఐ జిల్లాఅధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పాలం సుజాతజిల్లా మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు యస్ ప్రమీల, కాంగ్రెస్ నాయకుడు షేక్ మాలిక్, డోన్ నియోజకవర్గ నాయకుడు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో గ్రామాలను అభివృద్ధి చేద్దాం



గ్రామాల అభివృద్ధి పై మాట్లాడుతున్న ఎంపీపీ వీరభద్రుడు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** సమిష్టి కృషితో గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని మండల అధ్యక్షులు వీరభద్రుడు ఈరోజు ఏం వారం బుధవారం మండల ప్రజా పరిషత్ సమావేశపు ప్రాంగణంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక పై నేడు మండల స్థాయి శిక్షణా కార్యక్రమం ను మండల అధ్యక్షులు రామిశెట్టి వీరభద్రుడు ప్రారంభించడము జరిగింది. ప్రతి గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులు అధికారులు సర్పంచులు కలిసి గ్రామంలో వనరుల సేకరించి అభివృద్ధి ప్రణాళికను గుర్తించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామ పంచాయతీల అభివృద్ధికై ప్రత్యేక కార్యచరణను ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్ర జల వనరుల సలహాదారుడు గంగుల ప్రభాకర్ రెడ్డి,ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బీజేంద్రారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు కావున ప్రతి ఒక్కరూ ప్రతి గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు.కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలనాధికారి భరణి కుమారి, శిక్షకులు,స్వర్ణ కుమార్, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ కొండారెడ్డి, వెటర్నరీ డాక్టర్ సాయిబాబా ఏపీవ నిర్మల, అంగన్వాడి సూపర్వైజర్ సుశీల, హౌసింగ్ సిబ్బంది ఓబులేసు,మండల స్థాయి అధికారులు,గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌రెడ్డికి ఓటమి తప్పదు..

**డోన్ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గార్లపాటి మద్దులేటిస్వామి**



మాట్లాడుతున్న గార్లపాటి మద్దులేటిస్వామి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో సిఎం జగన్‌రెడ్డికి ఓటమి తప్పదనిడోన్ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గార్లపాటి మద్దులేటిస్వామి అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలిగా వైయస్.షర్మిల, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులుగా గిడుగు రుద్ర రాజును కాంగ్రెస్ ఆధిష్టానం నిర్ణయించినందుకు చాలా సంతోషంగా ఉందని, అనంతరం వారికి డోన్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేకంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వైయస్.షర్మిలా నాయకత్వంలో కీశే. వైయస్.రాజశేఖర్‌రెడ్డి ఆశయసాధన కోసం రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేయాలని ఆశయసాధన కొరకు కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్ళిపోయిన కాంగ్రెస్ వాదులారా తిరిగి రండి ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికలలో కేంద్రంలో బీజేపిని, ఏపి రాష్ట్రంలో జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెదింపాలన్నారు. కీశే. వైయస్ ఆర్ కుమార్తె షర్మిల కాంగ్రెస్‌లోకి రావడం ఖచ్చితంగా కాంగ్రెస్ ఓటు బ్యాంక్ అంత మరల కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి 2024 ఎన్నికల్లో జగన్ ఖచ్చితంగా ఓడిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు యు.జనార్ధన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వై.శేఖర్, పట్టణ అధ్యక్షులు ఆర్.గోపి నాథరావులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేత గుంటుపల్లె



విజేతకు ట్రోఫీ, నగదును అందిస్తున్న నాయకులు, నిర్వహకులు

**వెల్దుర్తిరూరల్, మేజర్ న్యూస్‌:** సంక్రాతి పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో బుధవారం సర్పంచ్ శీల ఈరమ్మ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన 10 ఓవర్ల టెన్నిస్ బాల్ క్రికెట్ నందు మండల పరిధిలోని గుంటుపల్లె గ్రామ జట్టు విజేతగా నిలిచింది. ఈ టోర్నమెంట్ నందు సుమారు 30 జట్లు పాల్గొనగా ఫైనల్ నందు నర్సాపురం, గుంటుపల్లె జట్లు తలపడ్డాయి. ఇందులో గుంటుపల్లె గ్రామ జట్టు విజేతగా నిలిచి రూ.15వేలు బహుమతి అందుకుంది. రన్నర్‌గా నిలిచిన నర్సాపురం గ్రామ జట్టు రూ.10వేలు బహుమతి అందుకుంది. వైయస్ఆర్ పార్టీ నాయకులు, సర్పంచ్ తనయుడు కృష్ణారెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు, ట్రోఫీలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, నిర్వహకులు బాలమద్ది, గంగాధర్, మహబూబ్‌భాష, ఎల్లరాజు, పి.మధు, ఎం.మధు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూతుల పరిశీలన

**ఓర్వకల్లు ,మేజర్ న్యూస్ :** మండలంలోని హుస్సేనాపురం శకునాల గ్రామాలను పోలింగ్ బూతులను కర్నూల్ డిఎస్పి విజయ్ కుమార్ ఓర్వకల్లు ఎస్సై రాజారెడ్డి వారి పోలీస్ సిబ్బందితో కలిసి బుధవారం పరిశీలించారు. శకునాల హుషనాపురం గ్రామాల్లో భూతస్థాయి అధికారులతో నాయకులతో కలసి ప్రజలు ప్రజాస్వామి పద్ధతిలో రాబోయే ఎన్నిల్లు నిర్వహించుకోవాలని ఎటువంటి అల్లర్లు గొడవలకు వెళ్లకుండా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించుకోవాలి అన్నారు. సమస్య ఆత్మక గ్రామాల్లో పోలింగ్ బూత్లను పరిశీలించారు.



సూర్య

గురువారం | 18 జనవరి 2024

## జగనన్న సంక్షేమ పాలనలో గడప గడపలో అభివృద్ధి



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మునయ్య

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్:** స్థానిక సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గుర్తించిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసే విధంగా ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని హరిజన పేట 1వవార్డు ఇంచార్జి మునయ్య అన్నారు. బుధవారం మునయ్య, మున్సిపల్ డీఈ మధు కుమార్, ఏఈ మనోహర్ రెడ్డిలతో కలిసి వార్డు అభివృద్ధిలో భాగంగా నిర్మించే సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ తదితర పనులను పరిశీలించి వారు తగు సూచనలు చేశారు. మునయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి పట్టణాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అన్నారు. గడప గడపలో గుర్తించిన పనులను ఎమ్మెల్యే సూచనల మేరకు పరిశీలించడం జరిగిందన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో వుండి సేవలు అందించాలని ఎమ్మెల్యే సూచించారని ఆయన అన్నారు.

## నేడే ఆత్మకూరులో బీసీ సభ

**వెలుగోడు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో సంగమేశ్వర సర్కిల్‌లో బీసీ సంఘ సమావేశంను నిర్వహిస్తున్నామని జాతీయ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘురాము యాదవ్, వెలుగోడు మండల నాయకులు నాగేశ్వరావు, నాగన్న, తెలుగు అంకన్న తెలిపారు. తదనంతరం వారు మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం కోసం మరో స్వతంత్ర్య పోరాట రథయాత్ర ఆత్మకూరుకు వస్తున్న సందర్భంగా చేపడుతున్నట్లు బీసీ సోదరులందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రథయాత్రతో పాటు బైకు ర్యాలీ నంద్యాల టర్నింగ్ నుండి ప్రారంభమై గౌడ్ సెంటర్, పాత బస్టాండు మీదుగా సంగమేశ్వర సర్కిల్‌కు చేరుకుంటుందన్నారు. జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సమావేశ కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు.

### అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణను

## విజయవంతం చేయండి

### – వైసీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు డాక్టర్ శశికళారెడ్డి



మాట్లాడుతున్న శశికళారెడ్డి

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్:** విజయవాడలో రేపు జరుగబోయే నూతన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నంద్యాల జిల్లాలోని ప్రజలు, వైసీపీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని వైసీపీ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు, ఏపిఎస్‌పిడిసిఎల్ ఇండిపెండెంట్ డైరెక్టర్ డాక్టర్ శశికళ రెడ్డి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ విజయవాడలో రేపు రూ.400కోట్ల వ్యయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని ఆమె తెలిపారు. ప్రతిఒక్కరు ఈ కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషదగ్గ విషయమని ఆమె తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన బీఆర్ అంబేద్కర్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఆయన విగ్రహ ఆవిష్కరణ చేసి ఘనమైన నివాళులు అర్పించడంపై రాష్ట్ర ప్రజలు స్వాగతించాలని వారు కోరారు.

## లోన్ మొత్తం చెల్లించినా ఇబ్బంది పెడుతున్నారు



తహసీల్దార్ రమేష్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న పొదుపు గ్రూపు సంఘం సభ్యులు, నాయకులు

**కౌతాళం, మేజర్‌న్యూస్:** తాము పొదుపు సంఘంలో తీసుకున్న అప్పు మొత్తం చెల్లించినా ఇంకా ఉందని, తమను ఇబ్బంది పెడుతున్నారని మండలంలోని కుంటనహాల్ గ్రామ దళిత పొదుపులక్ష్మి గ్రూపు, దళిత గంగ గ్రూపు సభ్యులు వాపోయారు. ఈ మేరకు బుధవారం వారు అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ రమేష్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు పొదుపు సంఘం గ్రూపుల వారు ఇంకా డబ్బులు చెల్లించాలని నిత్యం ఇబ్బందులకు పెడుతున్నారన్నారు. ఏపీఎంని సంప్రదించి కొత్త లోన్ ఇవ్వాలని కోరినా పట్టించుకోవడం లేదని, ఇంకా డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో తాము ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పొదుపు గ్రూపు సంఘం సభ్యులు నరసమ్మ, తాయమ్మ, మాదేవి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

### అవుకు ప్రభుత్వాస్పత్రిలో

## అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

### పాల్గొన్న చల్లా శ్రీలక్ష్మీ



**అవుకు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా 2.43 కోట్లతో పూర్తయిన అభివృద్ధి పనులను బుధవారం స్వర్గీయ ఎమ్మెల్సీ చల్లా భగీరథ రెడ్డి సతీమణి అవుకు మండల జెడ్‌పిటీసీ చల్లా శ్రీలక్ష్మీ, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్‌పి ఛైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.

# ఎన్నికల్లో వైసీపీ గెలుపుకు కృషి చేయండి

### – కాటసాని శివ నరసింహారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కాటసాని శివ నరసింహారెడ్డి

**గడివేముల, మేజర్‌న్యూస్:** రాబోవు ఎన్నికల్లో వైసీపీ పార్టీ విజయానికి కృషి చేయాలని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తనయుడు కాటసాని శివ నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో పలు గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద్భంగా ఆయన నాయకులతో మాట్లాడుతూ మండలంలో వైసీపీ పార్టీకి చెందిన నాయకులకు, పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరిస్తామని హామీనిచ్చారు. అన్ని గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంగా ఉండి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి, ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించడానికి కృషి చేయాలని అన్నారు. మాట తప్పని మడమ తిప్పని నాయకుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాలు రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జడ్‌పిటిసి ఆర్‌బి చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ శివరామి రెడ్డి, వైసీపీ జిల్లా సెక్రటరీ రఘుమాధవ రెడ్డి, మాజీ ఎంపీటిసి సంజీవరెడ్డి, నంద్యాల వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ బాల చెన్ని, వార్డు మెంబర్ రసూల్, సివి.రమణయ్య, రమణారెడ్డి, రామకృష్ణా రెడ్డి, అనిల్‌కుమార్ రెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ ఉసేన్‌బాష, మండల ఉపాధ్యక్షులు కాలు నాయక్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల ఉద్యమానికి సీపీఎం మద్దతు



అంగన్‌వాడీలకు మద్దతు తెలుపుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్:** 37రోజులుగా నిరవధిక సమ్మె చే పట్టిన అంగన్‌వాడీల ఉద్యమానికి సీపీఎం పార్టీ మద్దతు తెలుపుతున్నట్లు జిల్లా పార్టీ కార్యదర్శి టి.రమేష్ కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద జరుగుతున్న అంగన్‌వాడీల నిరసన దీక్షలో పాల్గొని మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇళ్లల్లో జరుపుకోవాల్సిన క్రిస్మస్, సంక్రాంతి పండుగలు నిరసన శిబిరాలలో మహిళలు జరుపుకోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటని అన్నారు. మహిళల జీవితాలను రోడ్డున పడవేసి సీఎం జగన్ మంగళగిరిలో సంక్రాంతి సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదం అన్నారు. మహిళల గురించి మాట్లాడే హక్కు ఈ ప్రభుత్వంపై లేదని భవిష్యత్తులో అంగన్‌వాడీలు నిర్వహించే పోరాటాలకు సీపీఎం పార్టీ తరుపుగా పూర్తి మద్దతు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రత్నమయ్య, డేవిడ్, రాజు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మార్కెట్ యార్డులో నిరుద్యోగ సమస్య, పెరుగుతున్న ధరలు, రాష్ట్రంలోని సమస్యలపై, ప్రభుత్వ విధానాలపై పోరాటాలు చేయాలని వారు మండల నాయకులను కోరారు.

## మనదేశం 2047 నాటికి వికసిత భారత్ కావాలన్నదే లక్ష్యం



జ్యోతిని వెలగించి కార్యాక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ చలువాది రంగమ్మ

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** మన దేశం 2047 సంత్సరం నాటికి వికసిత భారత్ కావాలన్నదే లక్ష్యమని భారతీయ జనతా పార్టీ నాయకులు అన్నారు.బుధవారం హొళగుంద గ్రామ పంచాయితీ కార్యాలయం ముందు వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యాక్రమం జరిగింది.గ్రామ సర్పంచ్‌రాలు చలువాది రంగమ్మ జ్యోతి ప్రజ్వాలను గావించి కార్యాక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో పార్టీ నాయకులు వివిధ శాఖాల అధికారులు హజరైయ్యారు.కార్యాక్రమం ఉద్దేశించించి పార్టీ నెషనల్ కౌన్సిల్ చిదానంద,మండల అధ్యక్షుడు ఏఈఎన్ ప్రసాద్ ప్రసంగించారు. ఈ కార్యాక్రమంలో పార్టీ అసెంబ్లీ కన్వీనర్ వెంకటరాముడు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ జక్కన్నచారి మండల కమిటి సభ్యులు జాంటీ వీరేష్,మండల ఉపాధ్యక్షుడు ఉలిగన్న, ప్రేమవర్దన్‌రెడ్డి, మృత్యుంజయ, మల్లికార్జున, ఎంపిడిఒ సుహాసినమ్మ, ఏఒ ఆనంద్, ఎస్‌బిఐ బ్యాంక్ మెనేజర్ సతీష్‌కుమార్, ఏపిఒ భక్తవత్సలం, గ్రామ కారాద్యదర్శి బి.రాజశేఖర్, చలువాది పంపాపతి, వెలుగు సీసీ ఓబులేసు, పీల్డ్ అసిస్టేంట్ మంజునాథ్, సచివాయ ఉద్యోగులు, వాలంటిర్లు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## హామీలు వద్దు.. వేతనం పెంచండి



ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు

**దొర్నిపాడు, మేజర్‌న్యూస్ :** రానున్న ఆర్థిక సంవత్సరం నుంచి వేతనాలు పెంచుతామని హామి ఇస్తున్న ప్రభుత్వం ఆ మేరకు లిఖితపూర్వక హామీ ఇవ్వాలని అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఉదయలక్ష్మీ, మాధవీలు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన దొర్నిపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ చేస్తున్న సమ్మెను 37వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేతనాలు పెంచితేనే సమ్మె విరమించి విధుల్లో చేరతామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఎన్ని నిర్భంధాలు ప్రయోగించి షోకాజ్ నోటీసులు పంపించినా మంత్రుల బృందం సజ్జల రామకృష్ణా రెడ్డి బెదిరింపు ధోరణిలో మాట్లాడినా తమ ఉద్యమాన్ని విరమించేది లేదని వారు హెచ్చరించారు. తమ న్యాయమైన కోరికలు తీర్చే వరకు తమ పోరాటం ఆగదని విధుల్లో చేరబోమని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్, దొర్నిపాడు మండల అద్యక్షులు ఉదయలక్ష్మీ, మాధవీ, టీచర్స్ వెంకట సుబ్బమ్మ, తులసమ్మ, సరోజినిబాయి, అరుణ కుమారి, లక్ష్మీదేవి, రమాదేవి, మంజుల, దానమ్మ, ఈశ్వరమ్మ, సుశీల, విజయలక్ష్మీ, మహాలక్ష్మీ, శారద, రాజేశ్వరీ, మల్లేశ్వరీ, లావణ్య, సుభాషిని, మార్తమ్మ, జ్ఞానమ్మ, లీలావతమ్మ, ఉమాదేవి, పద్మావతీలు పాల్గొన్నారు.

### సంక్షేమ ఫలాలు అందించేందుకే

# వికసిత్ భారత్ సంకల్పయాత్ర

**– 17 నుంచి 26వ తేది వరకు కార్యక్రమం**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం ప్రజలందరికి చేరాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడంతో పాటు అర్హులై ఉండి అందని లబ్దిదారుల పేర్లు నమోదు చేసుకొని గ్రామపంచాయతిలోని ప్రతి ఒక్కరికి అందించేందుకే వికసిత్ భారత్ సంకల్పయాత్రకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని డిపార్ట్‌మెంట్ ఆప్ ఫైనాన్షియల్ సర్వీస్ డైరె క్టర్ డా. సంజయ్‌కుమార్ అన్నారు. బుధ వారం మండలంలోని కరివేన గ్రామంలో ఎంపిడిఓ మోహన్‌కుమార్, కార్యదర్శి రాజశేఖర్, డిఆర్‌ఓ పల్లయ్య, డిపిఓ మంజుల వాణి, ఆర్డిఓ మిరియాల దాసు, డిఎఓ మోహన్‌రావు, నాబార్డు మేనేజర్ సుబ్బారెడ్డి, సర్పంచ్ మాణిక్యమ్మ, గ్రామ నాయకులు మురహరి జయరాజ్, శేషుల ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ప్రత్యేక ఢిల్లీ బృందంతో పాటు అన్ని బ్యాంకులకు సంబంధించిన మేనేజర్లు, తహశీల్ధార్ ఉమారాణి, పశువైద్యాధికారి అరుణ, ఎడిఎ ఆంజనేయ, ఏఓ విష్ణువర్ధన్ రెడ్డి, హౌసింగ్ ఎఇ ఉమా మహేశ్వర రెడ్డిలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మూరుమలూ ప్రాంతాలతోపాటు అడవి నమ్ముకొని జీవనం సాగించే చెంచు గూడేల్లో సైతం కనీస వసతులు కల్పించడంతో పాటు ఆర్థికంగా ఎదిగేందుకు సంక్షేమ ఫలాలు అందించాలన్న సంకల్పంతోనే వికసిత్ భారత్ సంకల్పయాత్రకు ప్రధాని మోడి శ్రీకారం చుట్టారని అన్నారు. అన్ని గ్రామపంచాయతీల్లో ఉన్న లబ్దిదారులకు సస్కృతి , సమాజం, విద్యా విధానం, అధ్మాత్మికకతతో సర్వముఖాభివృద్ది చెందాలన్నదే మోడి ధ్యేయమని అన్నారు. అరోగ్యకరమైన, సమర్థవంతమైన , సంస్కృత భారత దేశం అనే నినాదంతో ఈ కార్యక్రమ ఉద్దేశ్యమని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వివిధ బ్యాంకుల ద్వారా ఎన్నికైన లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈందర్భంగా నిర్వహించిన చిన్నారుల నృత్యాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, ప్రజలు పాల్గొన్నారు.



పొదుపు సంఘాల మహిళలకు చెక్కును అందజేస్తున్న దృశ్యం

## ఉప్పర్లపల్లెలో రాతిదూలం పోటీలు ప్రారంభం

**తుగ్గలి, మేజర్‌న్యూస్ :** మండలం పరిధిలోనే ఉప్పర్లపల్లి గ్రామంలో శ్రీ మౌలాలి స్వామి ఉరుసు సందర్భంగా రాతిదూలం లాగుడు పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి ఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రనాథ్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం లో జరుగుతున్న మౌలాలి స్వామి ఉరుసుకు వచ్చే భక్తులకు, గ్రామస్తులకు వినోదం కలిగించేందుకు ఈ పోటీలను నిర్వహించినట్లు వారు తెలిపారు. పోటీలలో విజేతులైన వృషభ యజమానులకు మొదటి బహుమతి రూ 20 వేలు నగదు సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, రెండవ బహుమతి రూ 15 వేలు చిప్పగిరి కృష్ణ, మూడో బహుమతి రూ 10 వేలు షేక్ పీరా, నాలుగో బహుమతి రూ 5వేలు మాను క్రింద హనుమన్న, ఐదో బహుమతి రూ 3 వేలు పుల్ల మనోహర్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామాంజనేయులు, వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి బీమా నాయక్, వైసిపి నాయకుడు భాస్కర్, విఆర్ఏ ల సంఘం జిల్లా నాయకులు రమేష్ ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



రాతిదూలం పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి

## ఈఓఆర్‌డి బదిలీ

### ఇంఛార్జ్ యుఓఆర్డీగా గోపాల్



**తుగ్గలి, మేజర్‌న్యూస్ :** తుగ్గలి మండల ఇన్చార్జి గ్రామీణ అభివృద్ధి విస్తరణ అధికారి (యుఓఆర్డి)గా గోపాల్ ను నియమిస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో యు ఓ ఆర్ డి గా పనిచేస్తున్న వీర్రాజుకు ఎంపీడీవో గా ప్రమోషన్ రావడంతో కొంతకాలం తిరుపాల్ యాదవ్ ఇన్చార్జి యు ఓ ఆర్ డి గా పనిచేశారు. అయితే ప్రస్తుతం తిరుపాల్ యాదవ్ ను ఎంపీడీఓ వివిధ కారణాలతో కౌతాళంకు బదిలీ చేయడం జరిగింది. దింతో పగిడిరాయి పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న గోపాల్ కు ఇన్చార్జి యు ఓ ఆర్ డి గా నియమిస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా యు ఓ ఆర్ డి గా బాధ్యతలు స్వీకరించిన గోపాల్ మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు కలసి గ్రామాలలో సమస్యలు లేకుండా చూడాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా త్రాగునీటి సమస్య, వీధి దీపాలు, డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

## వాలీబాల్ విజేతలకు బహుమతులు

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని నారాయణాపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామానికి చెందిన ఆత్మకూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్ నందగారి పద్మావతమ్మ, నందగారి శివయ్య, మాజీ జడ్‌పిటిసి సభ్యులు కంపమల్ల చిన్న మద్దిలేటిల ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది. వాలీబాల్ పోటీలలో పోటీ పడడానికి జిల్లా నలుమూలల నుండి క్రీడాకారులు వచ్చి పాల్గొన్నారు. వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.10వేలు మార్కెట్‌యార్డు డైరెక్టర్ నందగారి పద్మావతమ్మ, నందగారి శివయ్యలు అందజేయడం జరిగింది. రెండవ బహుమతి రూ.5వేలు మాజీ జడ్‌పిటిసి సభ్యులు చిన్న మద్దిలేటి, మాజీ ఎంపిటిసి తేలపురి నారాయణలు అందజేశారు. క్రీడాకారులందరికీ భోజనం వసతి గ్రామానికి చెందిన నందగారి కిరణ్, డీలర్ మాబుసా, కోల నాగార్జున ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బాబురావు, నారాయణ, అనిల్, కళ్యాణ్, సాగర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



బహుమతులను ప్రధానం చేస్తున్న నందగారి శివయ్య, మద్దిలేటి

## బీసీలకు ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలను కేటాయించాలి

### – బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**ఆదోనిరూరల్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లాలోని బీసీలకు ఎంపి, ఎమ్మెల్యే టిక్కెట్లను కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీలకంఠప్ప, ప్రధాన కార్యదర్శులు ఎం.డి. బసవరాజ్ స్వామి, మల్లేశ్వరరావులు పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈనెల 19వ తేదిన కర్నూలులో జరిగే జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే స్వాతంత్ర పోరాట రథయాత్రను జయప్రదం చేయాలన్నారు. ప్రస్తుతం ఈ రథయాత్ర ఇచ్చాపురం నుండి తిరుపతి వరకు నిర్వహిస్తారన్నారు. అందులోభాగంగా ఈనెల 18న నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణానికి చేరి పాములపాడు, నందికొట్కూరుకు రాత్రి చేరుకుంటుందన్నారు. 19వ తేదిన శుక్రవారం ఉదయం 11గంటలకు కర్నూలు చేరుకుంటుందని, బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని బైకర్యాలీ గాయత్రీ స్టేట్ నుండి జ్యోతిరావు పూలే విగ్రహం మీదుగా బీసీ భవన్‌వరకు నిర్వహిస్తారని, కర్నూలులో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు కోరారు.



మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

## ఉన్నత విద్యా అవకాశాలపై అవగాహన సదస్సు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్:** నంద్యాల పట్టణ శివారులోని శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రమణ్యం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా డిప్యూటీ డైరెక్టర్ ఇంటర్ నేషనల్ రిలేషన్స్ డాక్టర్ సయ్యద్ రియాజ్ అహ్మద్ హాజరయ్యారు. డాక్టర్ రియాజ్ అహమ్మద్ మాట్లాడుతూ అంతర్ జాతీయ ఉన్నత విద్యలలో అవకాశాలను విద్యార్థులు ఏవిధంగా రూపొందించుకోవాలి, ఫండింగ్, జాబ్స్‌కు ఏవిధంగా నమోదు చేసుకోవాలని అనే వివిధ అంశాలపైవిద్యార్థులకు అవసరమైన అంశాలను వివరించారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు దృష్టిలో ఉంచుకుని ఇటువంటి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. సీఎస్ఈ విభాగాధిపతి ఫరూక్‌ను, కో ఆర్డినేటర్ షర్మిల, శివరాం అభినందించారు.




సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సుబ్రమణ్యం

## ఆడుదాం ఆంధ్రా క్రికెట్ మ్యాచ్‌లో రాణించిన క్రీడాకారులు



**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం హెబ్బటం గ్రామంలో బుధవారం ఆడుదాం ఆంధ్రా కార్యాక్రమంలో భాగంగా క్రికెట్ మ్యాచ్‌ను నిర్వహించారు. 10 ఓవర్ల మ్యాచ్‌లో హెబ్బటం, కోగిల తోట జట్లు తలబడ్డాయి. ముందుగా బ్యాటింగ్ చేసిన హెబ్బటం జట్టు నిర్ణిత 10 ఓవర్‌లో 125 పరుగులు చేసింది. బ్యాట్స్‌న్యాన్ పీరా 32 బంతల్లో 58 పరుగులు, ఈరన్న 34 పరుగులు చేశారు.అనంతరం బ్యాంటింగ్ చేసిన కోగిలతోట జట్టు 10 ఓవర్‌లో 61 పరుగులు చేసి ఆలౌట్ అయింది.హెబ్బటం జట్టు విజయం సాధించింది. హెబ్బటం క్రిడాకారులు రాజు 2,ఉరుకుంద 2,శ్రీరాం 2 వికెట్లు తిశారు.అధిక పరుగులు చేసిన క్రీడాకారులను గ్రామస్తులు అభినందించారు.

## అంబేద్కర్ నిర్ధేశించిన సామాజిక న్యాయ మార్గంలో నడవాలి

### – జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి

**నంద్యాలకల్చరల్, మేజర్‌న్యూస్:** ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించిన భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నిర్ధేశించిన సామాజిక న్యాయ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కార్డియార్‌లో సామాజిక సమతా సంకల్పంలో భాగంగా డాక్టర్ బీ ఆర్ అంబే ద్కర్ ఛాయా చిత్ర ప్రదర్శనను జాయింట్ కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో జేసీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఈనెల 19న విజయవాడలో దాదాపు రూ.400 కోట్లతో 20 ఎకరాలలో అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటుతో పాటు 125అడుగుల బీఆర్ అంబేద్కర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని సామాజిక న్యాయానికి స్పూర్తిగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాన్ని ఛాయా చిత్ర ప్రదర్శన కలెక్టరేట్‌లో నిర్వహించడం జరిగిందన్నారు. డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప దార్శని కుడని, సామాజిక న్యాయం సాధించడంలో ఆయన మార్గం అనుసర ణీయమన్నారు. అనంతరం దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, మాల మహానాడు రాష్ట్ర గౌరవాధ్యక్షులు మేకల లింగస్వామి, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మన్న, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజు, దళిత సమాఖ్య జిల్లా అధ్యక్షులు కృష్ణ తది తరలు రాజ్యాంగ సృష్టికర్త బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర, ఆయన సమాజానికి చేసిన సేవ ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, డ్వామా పీడీ రామచంద్రారెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, దళిత సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొని అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు.



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి

